## ఎన్ఎస్ కేకే స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం...

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు కీలక సందేశాలు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 19 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# ఫార్మా భూములు సాగు చేయొద్దు

## - కలెక్టర్ ఆదేశాలు


- ఫార్మ భూములను సందర్శించిన ఆర్డీఓ అనంతరెడ్డి
- మేడిపల్లి రైతులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సిద్ధం
- ఎమ్మెల్యే సమయం కేటాయిస్తే డాక్యుమెంట్ల పంపిణీ

యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి): ఫార్మా సిటీ భూముల్లో రైతులు ఎవరు భూములను సాగు చేయొద్దని కలెక్టర్ ఆదేశించినట్లు ఆర్డిఓ అనంతరెడ్డి తెలిపారు. శనివారం ఫార్మా భూముల సందర్శనలో భాగంగా మేడిపల్లిలోని ఫార్మా భూముల్లో కొనసాగుతున్న పనులను ఆర్డిఓ సందర్శించారు. మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్దకు చెందిన రైతులు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములలో నష్టపరిహారం పొందిన రైతులు రానున్న వర్షాకాలంలో పరిహారం పొందిన భూములలో ఎలాంటి పంటలు సాగు చేయకూడదని

## సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో

# ఉచిత కార్డుల పంపిణీ

- ఓటర్, ఆబా, ఈ-శ్రామ్ కార్డుల కోసం ఉచిత దరఖాస్తులు -- ప్రజల నుంచి విశేష స్పందన



అల్వాల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి ) అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం లోని సరోజినీదేవి ప్రాంతంలో సామాజిక సేవలో ముందంజలో నిలుస్తున్న సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఉచిత దరఖాస్తుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్ కార్డు, ఆబా కార్డు, ఈ-శ్రామ్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ నీలిమ స్రవంతి లబ్ధిదారులకు ఆబా కార్డులు, ఈ-శ్రామ్ కార్డులు, ఓటర్ కార్డు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను




## సంక్షేమ కార్యక్రమాలు

# పకడ్బందీగా నిర్వహిస్తాం

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

# వరకట్న వేధింపులు ఆరోపణలు.. యువతి అనుమానాస్పద మృతి

- అల్వాల్ వెంకటాపురంలో ఘటన.. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

- మల్కాజ్‌గిరి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై కీలక వినతులు



# ఢిల్లీకి చెందిన ప్రముఖ బి-స్కూల్ ఎఫ్ఐఐబి హైదరాబాద్

## - ఇంటరాక్టివ్ కెరీర్ గైడెన్స్ సెషన్‌లను నిర్వహిస్తోంది




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** మేనేజ్‌మెంట్ ఆశావహులు సరైన కెరీర్ నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడే ప్రయత్నంలో భాగంగా,న్యూఢిల్లీకి చెందిన ఫార్చ్యూన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఎఫ్ఐఐబి), ఏప్రిల్ 23, 2026న హైదరాబాద్‌లో ఒక ఎఫ్ఐఐబి మిక్సర్ సెషన్‌ను నిర్వహించనుంది. ఒక ఇంటరాక్టివ్ మీట్–అండ్–ఎంగేజ్ ప్లాట్‌ఫామ్‌గా రూపొందించబడిన ఈ సెషన్,ఆశావహులు ప్రస్తుత విద్యార్థులు, అధ్యాపకులతో నేరుగా కనెక్ట్ అవ్వడానికి వీలు కల్పిస్తుంది. ఇది ఎఫ్ఐఐబి యొక్క అకడమిక్ ఎకోసిస్టమ్, బోధనా విధానం,క్యాంపస్ జీవితం,కెరీర్ మార్గాలపై స్పష్టమైన అవగాహనను అందిస్తుంది. ఈ సెషన్ మధ్యాహ్నం 12:30 గంటలకు హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న రోస్టరీ కాఫీ హౌస్‌లో ప్రారంభమవుతుంది. ఇది అర్థవంతమైన సంభాషణల కోసం ఒక అనధికారిక ఇంకా లోతైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. కేవలం సమాచారాన్ని పంచుకోవడమే కాకుండా,నిపుణుల మార్గదర్శకత్వం,తోటివారి దృక్పథం ద్వారా పాల్గొనేవారు తమ కెరీర్ ఎంపికలపై పునరాలోచించుకోవడానికి ఈ సెషన్ సహాయపడటాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. సరైన మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ను ఎంచుకోవడం అనేది కేవలం సమాచారం సేకరించడంతో ముగిసిపోదు,దానికి నిజమైన భాగస్వామ్యం మరియు స్పష్టత అవసరం. ఎఫ్ఐఐబి మిక్సర్ సిరీస్ ద్వారా,ఆశావంతులు స్వేచ్ఛగా సంభాషించడానికి, ప్రశ్నలు అడగడానికి,వారి విద్యా,వృత్తి ప్రయాణం ఎలా ఉండవచ్చో ప్రామాణికంగా అర్థం చేసుకోవడానికి మేము వేదికలను సృష్టిస్తున్నాము. ఈ నిర్ణయం తీసుకునే ప్రక్రియను మరింత పారదర్శకంగా అ–ర్థవంతంగా మార్చడమే మా లక్ష్యం. న్యూఢిల్లీలోని ఎఫ్ఐఐబి,పరిశ్రమతో అనుసంధానించబడిన అభ్యాసం,ఫలితాధారిత విద్యపై చూపే బలమైన ప్రాధాన్యతకు గుర్తింపు పొందింది. దీని ఏఐసిటిఈ –ఆమోదిత పిజిడిఎం ప్రోగ్రామ్‌లు,లైవ్ ప్రాజెక్ట్‌లు, కార్పొరేట్ ఇమ్మర్షన్,నిరంతర పరిశ్రమ పరస్పర చర్యల ద్వారా అకడమిక్ లోతును,హ్యాండ్స్–ఆన్ అనుభవంతో మిళితం చేస్తాయి. ఈ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా–ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలను కూడా తన పాఠ్యప్రణాళికలో చేర్చి,విద్యార్థులను డైనమిక్ వ్యాపార వాతావరణాలకు సిద్ధం చేస్తుంది. స్థిరమైన ప్లేస్‌మెంట్ ట్రాక్ రికార్డ్, పెరుగుతున్న పరిశ్రమ భాగస్వామ్యాలతో,ఎఫ్ ఐ ఐ బి భవిష్యత్–కేంద్రీకృత అభ్యాస పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తూనే ఉంది.

# బస్తీ బాటలో దూసుకెళ్తున్న మహమ్మద్ రఫీక్

## ప్రజల మధ్యకు... సమస్యలపై సూటిగా స్పందించిన మహమ్మద్ రఫీక్



**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ రామంతాపూర్ నెహ్రూ నగర్ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:దారుణ స్థితిలో ఉన్న రోడ్లుఅండర్ గ్రౌండ్ మంచినీటి ఇబ్బందులువిద్యుత్ స్తంభాల సమస్యలుఈ సమస్యల పై వెంటనే స్పందించిన రఫీక్ సంబంధిత అధికారులతో మాట్లాడి, ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు "ప్రజల సమస్యల పరిష్కారం మా మొదటి ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర భాస్కర్ మొగిలి లింగం, లఘుసాని శ్రీనివాస్ గౌడ్, నరసింహ గాయత్రి గౌడ్, వరలక్ష్మి, కేబుల్ అశోక్, ఎండీ షకీల్, ఎండీ నయీమ్, రాజ్ కుమార్, మహేష్, వెంకట్, చోటు బాయ్ సూర్య ఐకాన్, స్వామి మధు, సాయి, ఎండీ సిద్దక్, ముత్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ చెరువులలో దోమల మందు పిచికారీ

## - మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన తుంగతుర్తి రవి



**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ చెరువులలో ఈరోజు మున్సిపల్ అధికారులు డ్రోన్ సహాయంతో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల దోమలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో దోమల మందు పిచికారీ చర్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు అదేవిధంగా, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, అతి త్వరగా పూర్తిస్థాయిలో శుభ్రపరిచే చర్య తీసుకుంటామని ఎం ఎం సి అధికారులు వెల్లడించారు. దోమల నివారణ కోసం చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ ఎం ఎం సి బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్. వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు అలాగే పీర్జాదిగూడ, మేడిపల్లి, పర్వతపూర్ ఏరియాలో దోమల నివారణకు శాశ్వత పరిస్కారం చూపించాలని మున్సిపల్ అధికారులకు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో డీ ఈ జాహ్నవి ఏ ఈ ఈ మహేష్, ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఎస్ ఎఫ్ ఏ నరేష్ తదితర ఎం ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ లో 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ ఏ ఆర్ కె రెసిడెన్సీ నుండి వంజరి నర్సింగరావు ఇంటి వరకు శంకరయ్య కిరాణా దుకాణం వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శనివారం ఉదయం 8 గంటలకు బస్తీ వాసులతో కలిసి కాంట్రాక్టర్ ని పిలిపించి పనులను మొదలు పెట్టించారు అనంతరం రోడ్డు వెడల్పుని 4.5 మీటర్స్ తగ్గకుండా చూడాలని కాంట్రాక్టర్ కి ఆదేశించడం జరిగింది, అదేవిధంగా రోడ్డు నిర్మాణ సమయం లో బస్తి వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరిత గతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని బస్తీ వాసులకు కూడా కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ సమయంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్ ,పండ్ల కిషన్ తిరుపతి యాదవ, గౌరిగె ఐలేష్ బంటి గౌడ్, బస్తీ పెద్దలు బుచ్చిరెడ్డి సల్ల రాజిరెడ్డి సత్యనారాయణ, శంకరయ్య మొదలగువారు పాల్గొన్నారు

# విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణలపై అవగాహన సదస్సు

- పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులు అందేలా చూస్తాం..
- రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దు త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తాం.
- రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** పాడిరంగంపై ఆధారపడిన విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు విజయ డెయిరీ బోర్డు నిర్ణయించిందని రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్ తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో చంద్రధన బిఎంసీ పరిధిలోగల విజయ డైరీ పాడీ రైతులకు బ్యాంకు లోన్లు,సబ్సిడీలపై అవగాహన సదస్సును శనివారం ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్,జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్ మాట్లాడుతూ...పాడిరంగంపై ఆధారపడిన విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం చేసి పీ.ఎం.ఇ.జీ.పి ద్వారా లోన్ల కోసం విజయ డెయిరీ బోర్డు నిర్ణయించిందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులెవ్వరూ ఆదైర్యపడోద్దని త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సకాలంలో పాడి రైతులకు 15రోజుల్లోనే బిల్లులు అందేలా విజయ డైరీ ముఖ్య కార్యదర్శి,ఎండీలతో ఇటీవలి సమావేశంలో చర్చించామని ఆయన పేర్కొన్నారు. విజయ డైరీ పాడి రైతుల కోసం యూనియన్ బ్యాంక్ యాజమాన్యం లోన్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిందనీ తెలిపారు. విజయ డైరీ రైతులలోని ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు ఆవులు,ఎలక్ట్రికల్ వెహికిల్,సోలార్ పంపులు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆవుల షేడ్,ఆవులు,బర్లతో పాటు తదితర లోన్ల విషయంలో మహిళలు,వెనుకబడిన కులాలకు చెందిన పాడి రైతులకు 35% సబ్సిడీ,అలాగే బిసి జనరల్ రైతులకు 25% సబ్సిడీలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో విజయ డైరీ నుండి దాదాపు 1లక్ష లీటర్లు పాల ఉత్పత్తి జరిగేదని వారు తెలిపారు. రైతులను ఉద్దేశించి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి మాట్లాడుతూ...విజయ డైరీలో పాలు పోస్తున్న పాడి రైతులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయ డైరీలో కొన్ని లోటుపాట్ల వలన సకాలంలో బిల్లులు రాక గతంలో ఇబ్బంది పడుతున్న విషయాలను ఉన్నతాధికారులకు వివరించామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇటీవల వాటిని కుదించి నెల వరకు బిల్లులు వచ్చేలా చేసామన్నారు త్వరలోనే సకాలంలో 15రోజుల్లో పాల బిల్లులు జయ అయ్యేలా చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా సకాలంలో పాలు పోస్తూ విజయ డైరీకి సహకరించినందుకు ఆయన అభినందనలు తెలిపారు రైతులు పాల నాణ్యత పాల ఉత్పత్తిపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ విజయ డైరీ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్,వేముల కృష్ణ,సిబ్బంది నాగేష్,శంకర్,శ్రీను,రాజశేఖర్ శ్రీను,విజయ డైరీ రాంపూర్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,వెల్జాల్ అధ్యక్షుడు నరసింహా,మెదక్ పల్లి అధ్యక్షుడు మచ్చెందర్ రెడ్డి,పుల్‌సింగ్ తాండ అధ్యక్షుడు బాలు నాయక్,ఆయా గ్రామాల రైతులు నరసింహా రెడ్డి యాదయ్య,నాగేష్,శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనిషి మన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** నిన్న రాత్రి మాట ఇచ్చిన ప్రకారం ఉదయమే 160 ఎం ట్రాన్స్ఫారం పెట్టడం జరిగింది పరమేశ్వర్ రెడ్డి కి అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు రాత్రి అయినా, పగలు అయినా.. ప్రజల కష్టమే తన కష్టంగా భావించి ముందుండే వ్యక్తి అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీలోని సాయిరాం స్కూల్ గల్లీ, చారి హాస్పిటల్ ఆపోజిట్ లైన్ ప్రాంతంలో గత రాత్రి కొన్ని గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలిసిన వెంటనే అరుణ్ పటేల్ స్వయంగా అక్కడికి చేరుకుని, విద్యుత్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించారు కేవలం తాత్కాలికంగా విద్యుత్ పునరుద్ధరించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ డీ ఈ తో మాట్లాడి నిన్న రాత్రి ప్రస్తుతం ఉన్న 100 ఎం ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో, అధిక సామర్థ్యం కలిగిన 160 ఎం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేపించడం జరిగింది. సమస్య ఏదైనా, సమయం ఏదైనా.. మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న అరుణ్ పటేల్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలమేరకు కాలనీ లో పర్యటన

### బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు



**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** రామంతాపూర్ డివిజన్, ప్రగతి నగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్య పరిస్కారానికి మొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటనలో భాగముగా ఎమ్మెల్యే ఆదేశాలమేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వార్యములో శనివారం ప్రగతి నగర్ లో జలమండలి అధికారులు ( హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ) ,సుప్రజ (డీజీమ్ ), రవీందర్ (ఏ ఈ )పలువురు కాలనీ నేతలతో కలిసి వర్క్ ఎస్టిమేషన్ తీసుకోవటం జరిగింది ...ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు వెంకట్ రెడ్డి (ముఖ్య సలహాదారు ),జగదీశ్వర్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి). బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ ,మనీష్ ,రవి, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .... :

# సీఎం రేవంత్ రెడ్డి ని కలుసుకున్న గ్యారాల శ్రీనివాస్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** జిఎస్ సేవా సమితి చైర్మన్, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గ్యారాల శ్రీనివాస్ గౌడ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి/ఆమనగల్ ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీకి చెందిన ముడావత్ శ్రీను నాయక్ ఇటివల అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం పట్ల మేడిగడ్డ గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు శనివారం బాధిత కుటుంబ సభ్యులు శ్రీను నాయక్ భార్య,కూతుర్లు మంగా,గంగాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి తక్షణ సహాయంగా రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్,నిరంజన్ నాయక్,నవీన్ నాయక్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ 30 ఏళ్లకే ప్రమాద సంకేతాలు: కేర్ హాస్పిటల్స్ హెచ్చరిక

**- లక్షణాలు లేకుండానే లివర్ డ్యామేజ్...**
**ఐటీ, కార్పొరేట్ ఉద్యోగులు అధిక ప్రమాదంలో**
**- పాఠశాల పిల్లల్లో ఊబకాయం పెరుగుదల...**
**భవిష్యత్తులో లివర్ వ్యాధులకు ముందస్తు హెచ్చరిక**
**- కేవలం లివర్ టెస్ట్ సరిపోదు... పూర్తి స్క్రీనింగ్,**
**ఫైబ్రోస్కాన్‌తో ముందస్తు గుర్తింపు కీలకం**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**నగర జీవనశైలిలో ఒక నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభం వేగంగా పెరుగుతోంది. అంచనాల ప్రకారం, నగరాల్లో ప్రతి ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉండే అవకాశం ఉంది, అది కూడా ఎలాంటి లక్షణాలు లేకుండానే. కేర్ హాస్పిటల్స్ వైద్యులు చెబుతున్నదేమిటంటే, ఇప్పటివరకు వృద్ధుల్లో ఎక్కువగా కనిపించిన లివర్ సమస్యలు ఇప్పుడు 30--50 ఏళ్ల మధ్య వయస్సు వారిలో వేగంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో,పాఠశాల పిల్లల్లో మూడవ వంతు మంది ఊబకాయంతో బాధపడటం కూడా ఫ్యాటీ లివర్‌కు ముందస్తు కారణంగా మారుతోంది. ఇది కేవలం వైద్య సమస్య కాదు,జీవనశైలిలో వచ్చిన మార్పుల ప్రతిబింబం. రోజుకు గంటల తరబడి కూర్చునే ఉద్యోగాలు, అసమయ భోజనం, ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు, పెరుగుతున్న ఒత్తిడి,వ్యాయామం లేకపోవడం, ఇవి అన్నీ కలిసి లివర్‌పై మెల్లగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఐటీ, కార్పొరేట్ ఉద్యోగుల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది. షుగర్, అధిక బరువు, బీపీ వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది, అని కేర్ హాస్పిటల్స్ సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రామ్‌సాగర్ విద్యాసాగర్ తెలిపారు. లివర్ వ్యాధుల అసలు ప్రమాదం వాటి నిశ్శబ్ద స్వభావం. ప్రారంభ దశలో ఎలాంటి నొప్పి, ఇబ్బంది కనిపించదు. చాలా సందర్భాల్లో సాధారణ హెల్త్ చెకప్‌లో లేదా ఇతర సమస్యల కోసం చేసిన పరీక్షల్లోనే లివర్ డ్యామేజ్ బయటపడుతోంది. కొందరు చిన్న సమస్యతో ఆసుపత్రికి వచ్చి, పెద్ద లివర్ సమస్యతో బయటపడుతున్నారు. మరికొందరు పరిస్థితి తీవ్రమైన దశకు చేరిన తర్వాతే వస్తున్నారు, అప్పుడు సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ వంటి సంక్లిష్ట పరిస్థితులు ఎదురవుతాయి. చికిత్స క్లిష్టమవుతుంది, ఖర్చు పెరుగుతుంది, జీవన నాణ్యతపై ప్రభావం పడుతుంది. మా దగ్గరకు వచ్చే చాలా మంది రోగులకు ముందుగా ఎలాంటి లక్షణాలు ఉండవు. కానీ పరీక్షల్లో అడ్వాన్స్‌డ్ లివర్ డ్యామేజ్ బయటపడుతోంది. కేవలం లివర్ ఫంక్షన్ టెస్ట్ మాత్రమే సరిపోదు,పూర్తి స్థాయి పరీక్షలు అవసరం. రక్త పరీక్షలు,అల్ట్రాసౌండ్, అవసరమైతే ఫైబ్రోస్కాన్ ద్వారా లివర్‌లో కొవ్వు, గట్టితనం అంచనా వేయాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే ఫ్యాటీ లివర్ వంటి సమస్యలను నియంత్రించవచ్చు, కొన్ని సందర్భాల్లో పూర్తిగా తగ్గించవచ్చు. కానీ ఆలస్యం అయితే పరిస్థితి తీవ్రమై ట్రాన్స్‌ప్లాంట్ అవసరం కూడా రావచ్చు, అని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ హెపటోబిలియరీ డ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ సోనల్ అస్తనా తెలిపారు. ఈ పెరుగుతున్న సమస్యను దృష్టిలో ఉంచుకుని కేర్ హాస్పిటల్స్ సమగ్ర వైద్య విధానాన్ని అమలు చేస్తోంది. గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, క్రిటికల్ కేర్, ట్రాన్స్‌ప్లాంట్ విభాగాలు కలిసి రోగిని ప్రారంభ దశ నుంచే గుర్తించి చికిత్స అందించే విధంగా వ్యవస్థను రూపొందించారు. ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్స,జీవనశైలి మార్పులు, ఈ మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వైద్యులు చెబుతున్నారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ,ముఖ్యంగా షుగర్ లేదా కూర్చునే జీవనశైలి ఉన్నవారు, ప్రతి సంవత్సరం లివర్ స్క్రీనింగ్ చేయించుకోవాలి. అలసట, ఆకలి లేకపోవడం,అనూహ్యంగా బరువు పెరగడం, పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఇంకా ఒక ముఖ్యమైన అంశం, చాలా మంది స్వయంగా మందులు తీసుకోవడం, సప్లిమెంట్స్ అధికంగా వాడటం కూడా లివర్‌పై ప్రభావం చూపుతోంది. వైద్యుల సలహా లేకుండా దీర్ఘకాలంగా మందులు వాడటం వల్ల కూడా లివర్ డ్యామేజ్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే,సరే బాగానే ఉంది అనే భావనతో ఆరోగ్య పరీక్షలను వాయిదా వేయడం కూడా పెద్ద సమస్యగా మారుతోంది. ఊబకాయం ఉన్నవారు ప్రత్యేకంగా రెగ్యులర్ స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా ముఖ్యం,అని సీనియర్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కుమార స్వామి సూచించారు. లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం చిన్న మార్పులే చాలనేది వైద్యుల సూచన. సమయానికి ఆహారం తీసుకోవడం, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఎంపిక చేసుకోవడం, రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం,అవసరం లేని మందులు వాడకపోవడం, మద్యం పరిమితంగా తీసుకోవడం వంటి అలవాట్లు లివర్‌పై ఒత్తిడిని తగ్గిస్తాయి. కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రతి గంటకోసారి లేచి కాస్త నడవడం, రోజువారీ జీవనశైలిలో చిన్న మార్పులు చేయడం కూడా దీర్ఘకాలంలో మంచి ఫలితాలు ఇస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ వరల్డ్ లివర్ డే సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ప్రజలకు స్పష్టమైన సందేశం ఇస్తోంది లివర్ సమస్యలు మౌనంగా వస్తాయి... కానీ గుర్తించకపోతే ప్రాణాలకు ముప్పు. ముందస్తు పరీక్షలే రక్షణ.

# హెచ్.ఆర్. మోహన్ నేతృత్వంలో దళిత రత్నలకు ఘన సన్మానం



**- నాచారం వేదికగా సామాజిక సేవకులకు గౌరవ కిరీటం**
**- నాచారం సభలో సేవా స్ఫూర్తికి శిరోమానులు భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు**
**- దళిత రత్నుల సేవలకు ఘన గౌరవం -**
**- సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన పురస్కార గ్రహీతలు**

**ఉప్పల్, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నాచారం లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కొరిపాక అంజి మాదిగ, జర్నలిస్టులు ఇడపాక సురేష్, ఎల్ల సంతోష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్, విజయ్, కార్మిక సంఘ నాయకులు రమేష్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్.ఆర్. మోహన్ సమర్థవంతంగా నిర్వహించగా, వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి. కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మహేష్ యాదవ్, మామిడాల రాజిరెడ్డి, బాలరాజు, గద్ద క్రాంతి కిషోర్, శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెపల్లి నరేష్, చిలక నరేష్, సేవాదళ్ నాయకులు ఎండి ఫస్యుద్దీన్, మహిళా నాయకురాలు పూర్ణిమ, యువ నాయకులు మునీర్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజానికి మార్గదర్శకులని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతల సేవలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయని ప్రశంసించారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ అవార్డులు దళిత సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని, విద్య, ఐక్యత ద్వారా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను మోపిందని, సమాజ సేవలో మరింత కృషి చేస్తామని తెలిపారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయాలను జీవితాంతం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే సామాజిక సేవకులు లద్ద మల్లికార్జున్, సుధాకర్, ఎండి సాదిక్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం నాచారం డివిజన్‌లో సామాజిక ఐక్యతను మరింత బలపరిచేలా విజయవంతంగా ముగిసింది.

# మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం!

**-ఎమ్మెల్యే రంగారెడ్డి పై సత్య ఆరోపణలు మీకు తగదు**

**-మాజీ ఎమ్మెల్యే చేసిన భూకజాలను త్వరలో వెలికి తీస్తాం**

**- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి...**



**ఇబ్రహీంపట్నం 18 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే రంగారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దిష్టిబొమ్మను అంబేద్కర్ చౌరస్తాలో సాగర్ రహదారి పై దగ్ధం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటిసి భూపతిగల్ల మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఏదుల జంగారెడ్డి, నీళ్ల భాను గౌడ్, రాందాస్, ఏఎంసి డైరెక్టర్ డి రాజు, మంకాల దాసు హాజరై మాట్లాడుతూ... ఎమ్మెల్యే రంగారెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం మీకు తగదని హెచ్చరించారు. గత పది సంవత్సరాల పాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని పట్టించుకోలేని అసమర్ధ నాయకుడివి, నేడు ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటని అన్నారు. భూ కజ్జాల మీద పెట్టిన దృష్టి, నియోజకవర్గం అభివృద్ధి పై పెట్టలేదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఎమ్మెల్యే రంగారెడ్డి ఆధ్వర్యంలో అత్యధిక నిధులు వెచ్చించి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన భూ కబ్జాలను ఒక్కొక్కటిగా త్వరలో వెలికి తీసి నిరూపిస్తామని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆకుల ఆనంద్, కప్పరి చందు, మొహమ్మద్ గౌస్, రాఘవేందర్, రమేష్ దశరథ తిరుమల్, ఆముదాల యాదగిరి, సికిందర్ రెడ్డి, భరత్ రెడ్డి పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ మహనీయుల మాసం

**- మహనీయుల జాతరను జయప్రదం చేద్దాం**

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** మహనీయుల ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు ఈనెల 30 న చేవెళ్లలో నిర్వహించనున్న మహనీయుల జాతర ఏర్పాట్లు జోరందుకున్నాయి. కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆవిష్కరించగా, ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జాతరను విజయవంతం చేయడానికి గ్రామాల వారీగా ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం మహనీయుల మాసమని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం మహనీయులు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బసవేశ్వర, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్రను భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జాతరలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, మహనీయుల జీవితాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్లు రామస్వామి, మొకరం రాజు, బండి బాలకృష్ణ, నల్లోళ్ల శ్రీకాంత్, శివరాజ్, జానీ, ప్రభాకర్, ఆంజనేయులు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ కోశాధికారి ఏర్పుల మల్లేష్, సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.


# పేదల పెళ్లిళ్లకు అండగా 'కళ్యాణ లక్ష్మి'

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- 22 మందికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీకి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 22 మంది లబ్ధిదారులకు రూ. 22,00,352 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలు గౌరవప్రదంగా తమ కుమార్తెల వివాహాలు జరపడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం, షాదీ ముబారక్ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయన్నారు. పేదింటి కుటుంబాలలో ఆనందం నింపేందుకు ఈ పథకం భరోసాగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతి పేదవానికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణ నాయక్, సర్పంచులు మల్లారెడ్డి, పద్మమ్మ, పామేన రాములు, గౌడిచర్ల శ్రీనివాస్, బుచ్చయ్య, మాజీ సర్పంచ్లు పడాల ప్రభాకర్, రామ్ రెడ్డి, శంకర్, మాజీ ఎంపిటిసిలు గుండాల రాములు, రవీందర్ రెడ్డి, ఎల్లన్న, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియకత్, మైనార్టీ నాయకులు ఖదీర్,చాన్,అబ్దుల్ గని, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శశిధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు గ్రీన్‌మాట్,వాటర్ క్యాన్లు పంపిణీ



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ ఎన్నెండ్ల రవీందర్ రెడ్డిలు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న స్థలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని గ్రీన్‌మాట్,వాటర్ క్యాన్లను గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ అధ్వర్యంలో శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి కూలీలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎండలో పని చేసే సమయంలో తరచూ నీరు తాగడం,తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం,మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం,అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం,అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సోల్లు సుధాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి,వార్డు సభ్యులు బేగరి ఆలివేలు చిన్నయ్య,ముసలి పార్వతమ్మ వెంకటయ్య,గ్రామ పెద్దలు,నాయకులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి నిర్మాణానికి చేయూత నందిస్తున్న కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో గతంలో నిర్మించిన అసంపూర్తిగా ఉన్న ఇండ్ల కోసం సిమెంట్ చేయించుకోలేని దీన పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలే రవీందర్ రెడ్డి తమ స్వంత వ్యయంతో వంగూరి నరసింహ,వంకూరి మల్లయ్య,గుమ్మడి పార్వతమ్మ,గుమ్మడి మంజుల,జీనుకుంట్ల లలితమ్మ,పిరికిరాల పోచమ్మల ఇంటి ఫీనిషింగ్ కోసం శనివారం సిమెంట్ పంపిణీ చేయడం జరిగింది.గ్రామంలో సహాయం పొందిన నిరుపేద లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు మాలె రవీందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,మాజీ సర్పంచ్ బండి రఘుపతి వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోస్కె శ్రీశైలం,నాయకులు పెంటయ్య,యాదగిరి, నరసింహ,మల్లయ్య,గుమ్మడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెంజర్ల సెక్రటరీ గౌస్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి**



**కొత్తూర్ ఏప్రిల్ 18** కొత్తూరు మండలంలోని పెంజర్ల సెక్రటరీ గౌస్ పాషా జన్మదిన సందర్భంగా ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. గౌస్ పాషా కు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆర్ రాములు,కే మైబు,అబ్బాస్, దేశాల జైపాల్,కే రమేష్,దేశాల సహదేవ్,బి శ్రీను, అజ్జు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నిన్న జరిగిన హైదరాబాద్ కలెక్టరేట్ లోని హైదరాబాద్ జిల్లా శాఖ నిర్వహించిన భోజన విరమణ నిరసన సభకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు. అధికారులు. నాలుగో తరగతి సిబ్బంది. పెన్షనర్స్ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు ఇట్లు.. ఎస్ విక్రమ్ కుమార్ చైర్మన్ టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ కన్వీనర్ం

## భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

### అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీపీ శ్రీధర్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 18. (ప్రజా జ్యోతి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని బేగంపేట్ ఏసీపి గోపాల కృష్ణమూర్తి పర్యవేక్షణలో, బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి జోన్ డీసీపీ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లారీలు, ఆటోలు, గూడ్స్ వాహనాల డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ డీసీపీ శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, జాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎస్సై లు నందిత , శ్రీవర్ధన్, ఏఎస్ఐ అనిల్ కుమార్ ట్రాఫిక్ ఎస్సై లు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- ఘనంగా పెంజర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలు**

**- గ్రామ కరోబార్ బాలకృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



**కొత్తూర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్న కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కరోబార్ బాలకృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కేక్ కట్ చేసి తినిపించి శాలువాతో సన్మానించి గౌస్ పాషా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేపల్లి రవీందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘం పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తే బహిష్కరణ ఖాయం!

**-సంఘాన్ని వాడుకుంటే ఊరుకోం...టిడిఎస్ఎస్ ఘాటు స్పందన**



**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం పేరును దుర్వినియోగం చేస్తూ, తాను వ్యవస్థాపక అధ్యక్షుడినని ప్రకటించుకున్న ఆదిముల్ల రాము ప్రచారం పూర్తిగా అసత్యమని టిడిఎస్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం బాలానగర్ రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో సంఘం నాయకత్వం ఏకగ్రీవంగా ఈ అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ, ఇది కేవలం వ్యక్తిగత ప్రచారం కోసం చేసిన కుట్రగా పేర్కొంది. సంఘం ముఖ్య సలహాదారుడు నల్లా విల్సన్ మాట్లాడుతూ, సంఘం స్థాపనలో నిజంగా కృషి చేసిన వారిని పక్కనబెట్టి, ఎప్పుడూ కనిపించని వ్యక్తి ఒక్కసారిగా వ్యవస్థాపకుడినని చెప్పుకోవడం దురుద్దేశపూరిత చర్యయని మండిపడ్డారు. సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు కలమూరి శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహంకాళి శివశంకర్ తదితరులు మాట్లాడుతూ ఇది సంఘాన్ని దెబ్బతీయడానికి పన్నిన పథకం తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు. ఈ నెల 14న శోభనా బస్ స్టాప్ వద్ద జరిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, అసలు కార్యక్రమం నిర్వహణలో శ్రమించిన నాయకులను పక్కన పెట్టి, కొందరు వ్యతిరేక వర్గాలు ముందే వచ్చి ఎమ్మెల్యేతో కలిసి కార్యక్రమాన్ని తమదిగా చూపించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ ఘటనను ఉపయోగించుకుని ఆదిముల్ల రాము తాను వ్యవస్థాపకుడినని ప్రచారం చేసుకోవడం సంఘాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారు. సంఘం ఏర్పాటైన ప్రారంభ దశలో అడాక్ కమిటీలోనూ లేని వ్యక్తి, ఇప్పుడు వ్యవస్థాపకుడిగా చెప్పుకోవడం ఎంత వరకు సమంజసం? అని నాయకులు ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక స్పష్టమైన కుట్ర ఉందని, సంఘం ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని శక్తులు కదిలిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఇకపై సంఘం పేరుతో సంఘానికి వ్యతిరేకంగా లేదా చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఎవరైనా వ్యవహరించినా, ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి సంజాయిషులు అడగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆదిముల్ల రామును సంఘం నుండి మాత్రమే కాకుండా, ప్రాథమిక సభ్యత్వం నుండి కూడా బేషరతుగా బహిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సంఘం అనేది వ్యక్తులది కాదనీ, ఆశయాలదని దానిని వ్యక్తిగత ప్రచారం కోసం వాడుకునే ప్రయత్నం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించంబోమని వారు హెచ్చరించారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 'శ్రమదానం కార్యక్రమం': స్వచ్ఛత దిశగా ముందడుగు



**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలానగర్ పోలీసులు శనివారం 'శ్రమదానం' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, పచ్చదనాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలానగర్ సీఐ నరసింహ రాజు పర్యవేక్షణలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్సైలు హాజీ మియా, వినోద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్టేషన్ ఆవరణలో ఏళ్ల తరబడి నిలిచిపోయిన పాత వాహనాలను క్రమపద్ధతిలో అమర్చారు. అలాగే పేరుకుపోయిన చెత్తను వేరు చేసి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ.. కేవలం పోలీస్ స్టేషన్లే కాకుండా, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ స్వచ్ఛత కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది. ప్రజలు కూడా తమ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుకోవడంలో చొరవ చూపాలని సీఐ నరసింహ రాజు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇప్పుడు మరింత క్రమబద్ధంగా, ప్రజలకు అనుకూలమైన వాతావరణంతో కనిపిస్తుందని, పౌరులు కూడా ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇండియాస్ ఫస్ట్ బిగ్ సి- వివో ప్రీమియం ఎక్స్పీరియన్స్ జోన్

**-ఎం బాలు చౌదరి పౌండర్ డ సీ ఎం డి**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లోనే నెంబర్.1 మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి' లో భారతదేశంలోనే తొలిసారిగా బిగ్ సి అమీర్పేట్ వివో ప్రీమియం ఎక్స్పీరియన్స్ జోన్ గ్రాండ్ లాంచ్ ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి అనేక మంది వినియోగదారులు, టెక్నాలజీ అభిమానులు హాజరై, కొత్త అనుభవాన్ని ఆస్వాదించారు. ఈ ఎక్స్పీరియన్స్ జోన్లో, వినియోగదారులు వివో క్రొత్త స్మార్ట్ఫోన్ల కటింగ్-ఎడ్జ్ డిజైన్, పవర్ఫుల్ పర్ఫామెన్స్ స్టన్నింగ్ కెమెరా ఫీచర్స్ ను ప్రత్యక్షంగా చూసి, అనుభవించే అవకాశం పొందారు. ఈ సందర్భంగా సంస్థ సి. యం.డి. శ్రీ యం. బాలు చౌదరి మాట్లాడుతూ... వివో యొక్క ఆధునిక టెక్నాలజీ, బిగ్ సి యొక్క విశ్వసనీయ సేవలు కలిసిన ఈ కొత్త జోన్, వినియోగదారులకు ఒక ప్రత్యేకమైనఅనుభూతిని అందించిందని, ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైల్స్ స్పెషల్ ఫిజికల్ పాప్ ఈ ఎక్స్ సిట్టింగ్ టైల్స్ స్పెషల్ సర్ప్రైజ్ చేయబడ్డాయి అని తెలిపారు. ఈ ఆఫర్ల ద్వారా,వివో క్రొత్త స్మార్ట్ఫోన్లను మరింత సులభంగా,ఆకర్షణీయమైన ధరలతో పొందే అవకాశం లభించింది అని తెలిపారు. ఈ వేసవి సీజన్లో బిగ్ సి వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ఆఫర్లు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన బిగ్ సి లో ఈ సమ్మర్ ఆఫర్లు వినియోగదారులకు మరింత ప్రయోజనం కలిగించడానికి రూపొందించబడ్డాయి. రూ. 10,000 వరకు ఇన్స్టంట్ క్యాష్ బ్యాక్,అలాగే అస్యూర్ గిఫ్ట్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ వేసవిలో ప్రత్యేక ఆకర్షణగా ఎయిర్ కండిషనర్స్ పై 25% వరకు డిస్కౌంట్ ఇవ్వబడుతుంది. అంతేకాదు. ఈఎంఐ సౌకర్యం కేవలం రూ. 1999 నుండి ప్రారంభం అవుతుంది. అందువల్ల ఎవరికైనా సులభంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. బిగ్ సి ఎప్పుడూ వినియోగదారుల కోసం ఉత్తమమైన ఆఫర్లు, సౌకర్యాలు అందించడానికి కట్టుబడి ఉంటుంది. ఈ సమ్మర్ ఆఫర్లతో ప్రతి ఒక్కరూ కూల్ గా,హ్యాపీ గా ఉండాలని మా ఆశయం. ఈ సందర్భంగా బిగ్ సి ఎగ్జిక్యూరిటివ్ డైరెక్టర్ యం. స్వప్న కుమార్ వివో ప్రతినిధులు. ఆతిష్ భార్గవ (వివో జనరల్ మేనేజర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ). అశ్వని భాస్కర్ (వివో ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్),రూపేష్ శర్మ (వివో ఇండియా చీఫ్ రిటైల్ ఆఫీసర్) పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలుసుకున్న గ్యారాల శ్రీనివాస్ గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్లా ఐలయ్యతో కలిసి జీఎస్ సేవా సమితి చైర్మన్, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గ్యారాల శ్రీనివాస్ గౌడ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



# సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల బలోపేతమే లక్ష్యం

## - లఘు ఉద్యోగ భారతి అఖిల భారత అధ్యక్షుడు మధుసూదన్ దాదు




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల బలోపేతమే లక్ష్యమని లఘు ఉద్యోగ భారతి అఖిల భారత అధ్యక్షుడు మధుసూదన్ దాదు తెలిపారు. రాజేంద్రనగర్ దగ్గర ఆరామ్‌ఘర్‌లో ఉన్న బికనేర్‌వాలా బొటిక్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, వ్యాపారవేత్తలకు అందిస్తున్న సహాయంపై వివరించారు. ఈ సమావేశంలో లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంయుక్త ప్రధాన కార్యదర్శి మోహన్ సుందరం, అఖిల భారత ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు బీ అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే నరేంద్రనాథ్ దత్, కోశాధికారి ఓం అనుజ్ ఖేరండేవాల్ పాల్గొన్నారు. లఘు ఉద్యోగ భారతి ఒక జాతీయ స్థాయి సంస్థ. దేశవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) అభివృద్ధి, బలోపేతం కోసం పని చేస్తుంది. ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని సాధించడం, ఉపాధి అవకాశాలు పెంచే పారిశ్రామిక వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా ముందుకు సాగుతుంది. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న చిన్న,సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం ధ్యేయంగా ఉంది. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. యువత,నిపుణులను ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా మారేందుకు ప్రేరేపిస్తుంది. ఎంఎస్‌ఎంఈల సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తుంది. పరిశ్రమలకు అనుకూలమైన విధానాల రూపకల్పనకు సహకరిస్తుంది. చిన్న పరిశ్రమల్లో ఆధునికీకరణ,ఆవిష్కరణలు,కొత్త సాంకేతికతలను స్వీకరించేందుకు ప్రోత్సహిస్తుంది. ఎంఎస్‌ఎంఈల మధ్య పరస్పర అనుసంధానం, సహకారం పెంపొందించే బలమైన వేదికను సృష్టిస్తుంది. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, వ్యాపార సమావేశాలు నిర్వహిస్తూ.. జ్ఞానం, వ్యాపార అవకాశాలను పంచుకుంటుంది. వ్యవసాయ పారిశ్రామిక, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మీద శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఎంఎస్‌ఎంఈల సంక్షేమం కోసం ప్రభుత్వ విభాగాలతో చర్చలు జరుపుతుంది. సూచనలు ఇస్తుంది. ఉత్పాదకత, పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు పరిశ్రమ క్లస్టర్ల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. ఎగ్జిబిషన్లు, కొనుగోలుదారులు - అమ్మకందారుల సమావేశాల ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించేందుకు ఎంఎస్‌ఎంఈలకు సహాయం చేస్తుంది. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, నిధుల అవకాశాలపై సభ్యులకు అవగాహన కల్పిస్తుంది. గ్రామీణ స్థాయిలో వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తుంది.

# నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం


## - కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**కేశంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని కోనపల్లి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకున్న లబ్ధిదారులు బర్కం యాదమ్మ కిన్నెర మంజుల ఇండ్లను గ్రామ సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి డిప్యూటీ సర్పంచ్ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం నిర్వహించారు గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యమని అన్నారు గత ప్రభుత్వం హామీలు ఇచ్చిందే తప్ప అమలు చేసింది ఏమీ లేదని ఆమె దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అమలు చేస్తూ వస్తుందని కొనియాడారు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఈరోజు ప్రజలందరూ ధైర్యంగా ముందడుగు వేస్తున్నారని తెలిపారు ఇల్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్నారంటే అది ఎమ్మెల్యే సహాయ సహకారాలతోనే నని ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ నరసింహారెడ్డి వార్డు మెంబర్ గ్యార సురేష్ రంగు నరసింహ వాక్కుడావత్ బద్రు ఇందిరమ్మ ఇంటి సభ్యులు ఎస్ జంగయ్య లలిత మాధవరెడ్డి మహేందర్ ఎండి అఖిల్ సుధాకర్ ఎస్ నరసింహ సత్యం మహేష్ శేఖర్ సునీల్ రాజు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎన్‌ఎస్ కేకే స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం...

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు కీలక సందేశాలు




## - అదనపు డీసీపీ సుదర్శన్

**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడలోని ఎన్‌ఎస్ కేకే హై స్కూల్‌లో "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, డ్రగ్స్ అవగాహన" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సిఐ నర్సింహా రాజు నాయకత్వం వహించగా, పోలీస్ అధికారులు, వైద్య నిపుణులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, డ్రగ్స్ దుష్ప్రభావాలపై జాగ్రత్తలు బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించి, వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా పోలీసులు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ సందేశం స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్. సునీత అతిథులను స్వాగతిస్తూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు పోలీసుల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అభినందించారు. అదనపు డీసీపీ సుదర్శన్ కీలక సూచనలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించాలి, రోడ్లపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం ప్రమాదకరం, దీర్ఘ ప్రయాణాల్లో ప్రతి 2 గంటలకు విరామం తీసుకోవాలి, సీటుబెల్ట్, హెల్మెట్ తప్పనిసరి అన్నారు. అలాగే, ఇటీవల యువతలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ భద్రతపై అవగాహన ఈ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులకు హెల్మెట్ ప్రాముఖ్యత ట్రాఫిక్ నియమాల పాటింపుబాధ్యతాయుత డ్రైవింగ్ గురించి స్పష్టంగా వివరించారు. సిఐ నర్సింహా రాజు సందేశం "విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు. రోడ్డు భద్రత, క్రమశిక్షణ, బాధ్యతపై అవగాహన పెంపే నిజమైన విద్య" అని తెలిపారు. రోడ్లపై తీసుకునే ప్రతి నిర్ణయం సమాజంపై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎన్సి హాస్పిటల్ వైద్య నిపుణులు డా. హరినాథ్ బాలానగర్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ డిఐ సక్రమ్, ఎస్ఐ సరిత రెడ్డి, ఎస్ఐ హాజీ మియా స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


## - కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మొక్కలు,వరి ధాన్యం వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ద్వారా కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి శనివారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం అందించే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు.కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు.ఎవరైనా రైతులు సన్ ఫ్లవర్ పండించినవారు ఉంటే పడకల్ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో మాజీ చైర్మన్ అంజయ్య గౌడ్,మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ రవికుమార్,మాజీ ఎంపిటిసిలు ఎం. అంబాజీ,బి సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు బి. నర్సింలు,అజీజ్,సర్పంచ్ తనయుడు వారణాసి వెంకటేష్,పిఎసిఎస్ గోదాం ఇన్చార్జ్ ఏన్. విజేందర్ రెడ్డి,వార్డు సభ్యులు వి. శేఖర్,డి. శ్రీశైలం ,శ్రీరాములు నాయకులు నరేందర్,విజయ్ కుమార్,యూసుఫ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జీఓ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా శివకుమార్, కార్యదర్శిగా శ్యామ్ రావు



**చేవెళ్ల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం (టీఎన్‌జీఓ) చేవెళ్ల తాలూకా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన తాలూకా స్థాయి సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పాలుబాయ్ ఈశ్వర్ వ్యవహరించారు. తాలూకా అధ్యక్షుడిగా జె. శివకుమార్ (పంచాయతీ కార్యదర్శి, అలూరు), ఉపాధ్యక్షురాలిగా జ్యోతి (హాస్టల్ వార్డెన్, షాబాద్), కార్యదర్శిగా డి. శ్యామ్‌రావు (జూనియర్ అసిస్టెంట్, షాబాద్), సంయుక్త కార్యదర్శి (మహిళా విభాగం)గా వాసవి రెడ్డి (పంచాయతీ కార్యదర్శి, ఈర్లపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జి. మహేందర్ (మార్కెటింగ్ కార్యదర్శి), కోశాధికారిగా ఆనంద్ సింగ్ (జూనియర్ అసిస్టెంట్, ఎస్టీఓ చేవెళ్ల), ప్రచార కార్యదర్శిగా బి. సంగారెడ్డి (పంచాయతీ కార్యదర్శి, గొల్లపల్లి) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కె. నర్సింహులు (మిషన్ భగీరథ), మహిళా విభాగం సభ్యురాలిగా వినోద (సీనియర్ అసిస్టెంట్, ఆలూరు) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జె. శివకుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. వరుసగా రెండోసారి బాధ్యతలు అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, టీఎన్‌జీఓ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ నీరడి లక్ష్మీదేవి శనివారం పరమపదించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా రూ. 6వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్,డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యులు గోద శ్రీరాములు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలకిష్టయ్య,భాస్కర్,చీపిరి కృష్ణ,ఆయిల్ పెంటయ్య గౌడ్,కుమ్మరి కృష్ణయ్య,మురళీకృష్ణ,మల్లేష్,పాండు,అశోక్ పాల్గొన్నారు.

# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కార్డుల పంపిణీ

**- ఓటర్, ఆబా, ఈ-శ్రామ్ కార్డుల కోసం ఉచిత దరఖాస్తులు -- ప్రజల నుంచి విశేష స్పందన**







**అల్వాల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం లోని సరోజినీదేవి ప్రాంతంలో సామాజిక సేవలో ముందంజలో నిలుస్తున్న సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఉచిత దరఖాస్తుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్ కార్డు, ఆబా కార్డు, ఈ–శ్రామ్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ నీలిమ స్రవంతి లబ్ధిదారులకు ఆబా కార్డులు, ఈ–శ్రామ్ కార్డులు, ఓటర్ కార్డు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఎలాంటి రుసుము లేకుండా ఓటర్ కార్డు, ఆబా కార్డు, ఈ–శ్రామ్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించి, ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, వంశీ, బాలేష్, వేణుగోపాల్, శివాని తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



**తలకొండపల్లికి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో విద్యార్థులను శనివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..విద్యా ద్వారానే ఉన్నతమైన శిఖరాలు పొందవచ్చని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచిపేరు తీసుకోవాలని వారు కొనియాడారు. వచ్చే సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తానని సర్పంచ్,ఉప సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అనిత,ఉప సర్పంచ్ మంజుల,వార్డు సభ్యులు లక్ష్మమ్మ,రజిత ,మనోహర్ మీసాల మధు,సి హెచ్ పవన్,నీలం కృష్ణయ్య,ఆశాలు గ్రామ పెద్దలు,యువకులు తదితరులున్నారు.

## నేడు ఐక్యత ట్రస్ట్ ద్వారా యువతి,యువకులకు ఉచిత శిక్షణ

**- శిక్షణ తరగతులను ప్రారంభించనున్న ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



**తలకొండపల్లి,ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతి, యువకులకు ఎస్ఐ,కానిస్టే బుల్ ఉచిత శిక్షణను నేడు ఐక్యత ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు .ఆయన నేడు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించనున్నారు. తలకొండపల్లి మండలంలోని యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇది గొప్ప అవకాశం అని వారు తెలిపారు. మండల కేంద్రంలోని రెడ్డి కాంప్లెక్స్ లో యువతీ యువకులకు ఎస్ఐ,కానిస్టేబుల్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.. ఈ శిక్షణలో రాష్ట్రస్థాయిలో నిప్పులైన ఉద్యపకులచే శిక్షణ ఇస్తున్నట్లు,డైలీ పరీక్షలు,వీక్లీ గ్రాండ్ టెస్ట్‌లు,నాన్ మ్యాస్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ ప్రతిరోజు 9 గంటల సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు వారి పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. యువతి యువకులు ఐక్యత ట్రస్ట్ ద్వారా అందజేస్తున్న ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## నేడు వెల్జాల్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాక



**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్ర ామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించనున్నారు. గ్రామంలో నూతనంగా ఎర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంబించున్నారు.

## వేసవిలో ప్రయాణికులు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఆందోజు సత్యం చారి చలివేంద్రం ఏర్పాటు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** వేసవికాలంలో భానుడి ఉగ్రరూపానికి వాతావరణం కాస్త నిప్పుల కొలిమిగా మారిపోయింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బయటకు అడుగు పెట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోలేక పశు, పక్షాదులు, మానవులు సైతం దాహార్తితో విలవిలలాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో తన వంతు ఉడతా భక్తిగా కొందరి దాహార్తిని అయినా తీర్చాలని చిరు సంకల్పంతో హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి తన సొంత డబ్బులను వెచ్చించి సాగర్ జాతీయ రహదారి సాగర్ రింగ్ రోడ్ దేవరకొండ జిల్లా సర్వీస్ బస్ స్టాప్ వద్ద చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మనసుంటే మార్గం ఉంటుందని సందర్భానుసారం సమాజానికి తన వంతుగా ఏదో ఒక రూపంలో సేవ చేస్తూ తన జన్మకు సార్ధకత చేకూర్చుకుంటున్నాడు. తనవంతుగా కొద్ది మందికైనా ఏదో ఒక రూపంలో సేవ చేసుకునే భాగ్యాన్ని కలిగించిన భగవంతుడికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మానవ సేవే మాధవ సేవ అని, తోటి మనిషికి సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్లుగా తాను భావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపార్మెంట్ ఏడిసి రవీందర్ రెడ్డి, భూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మా భూములు సాగు చేయొద్దు: కలెక్టర్ ఆదేశాలు

**- ఫార్మ భూములను సందర్శించిన ఆర్డిఓ అనంతరెడ్డి**

**- మేడిపల్లి రైతులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సిద్ధం**

**- ఎమ్మెల్యే సమయం కేటాయిస్తే డాక్యుమెంట్ల పంపిణీ**

**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** ఫార్మా సిటీ భూముల్లో రైతులు ఎవరు భూములను సాగు చేయొద్దని కలెక్టర్ ఆదేశించినట్లు ఆర్డిఓ అనంతరెడ్డి తెలిపారు. శనివారం ఫార్మా భూముల సందర్శనలో భాగంగా మేడిపల్లిలోని ఫార్మా భూముల్లో కొనసాగుతున్న పనులను ఆర్డిఓ సందర్శించారు. మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్దకు చెందిన రైతులు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములలో నష్టపరిహారం పొందిన రైతులు రానున్న వర్షాకాలంలో పరిహారం పొందిన భూములలో ఎలాంటి పంటలు సాగు చేయకూడదని కలెక్టర్ సూచించినట్లు చెప్పారు. రైతులంతా విషయాన్ని గమనించాలని కోరారు. మేడిపల్లిలో పరిహారం పొందిన రైతులకు కేటాయించిన ప్లాట్ల కోసం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సిద్ధమైనట్లు చెప్పారు. డాక్యుమెంట్ జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సమయం కేటాయిస్తే రైతులందరికీ డాక్యుమెంట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. మేడిపల్లి అనంతరం నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద రైతులకు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్ల జాబితాలను ప్రదర్శనకు ఉంచుతామని చెప్పారు. తహసిల్దార్ అయ్యప్ప, ఇతర అధికారులు ఆర్డీవో వెంటనున్నారు.



# విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణలపై అవగాహన సదస్సు

**- పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులు అందేలా చూస్తాం..**
**- రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దు త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తాం.**
**- రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్**




**తలకొండపల్లి ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** పాడిరంగంపై ఆధారపడిన విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు విజయ డెయిరీ బోర్డు నిర్ణయించిందని రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్ తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో చంద్రధన బిఎంసీ పరిధిలోగల విజయ డైరీ పాడీ రైతులకు బ్యాంకు లోన్లు,సబ్సిడీలపై అవగాహన సదస్సును శనివారం ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్,జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రాష్ట్ర విజయ డైరీ జనరల్ మేనేజర్ మధు సుధన్ మాట్లాడుతూ...పాడిరంగంపై ఆధారపడిన విజయ డైరీ పాడి రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం చేసి పీ.ఎం.ఇ.జీ.పి ద్వారా లోన్ల కోసం విజయ డెయిరీ బోర్డు నిర్ణయించిందని తెలిపారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులెవ్వరూ ఆదైర్యపడోద్దని త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు.సకాలంలో పాడి రైతులకు 15రోజుల్లోనే బిల్లులు అందేలా విజయ డైరీ ముఖ్య కార్యదర్శి,ఎండీలతో ఇటీవలి సమావేశంలో చర్చించామని ఆయన పేర్కొన్నారు.విజయ డైరీ పాడి రైతుల కోసం యూనియన్ బ్యాంక్ యాజమాన్యం లోన్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిందనీ తెలిపారు.విజయ డైరీ రైతులలోని ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు ఆవులు,ఎలక్ట్రికల్ వెహికిల్,సోలార్ పంపులు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆవుల షేడ్,ఆవులు,బర్లతో పాటు తదితర లోన్ల విషయంలో మహిళలు,వెనుకబడిన కులాలకు చెందిన పాడి రైతులకు 35% సబ్సిడీ,అలాగే బిసి జనరల్ రైతులకు 25% సబ్సిడీలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో విజయ డైరీ నుండి దాదాపు 1లక్ష లీటర్లు పాల ఉత్పత్తి జరిగేదని వారు తెలిపారు.రైతులను ఉద్దేశించి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి మాట్లాడుతూ...విజయ డైరీలో పాలు పోస్తున్న పాడి రైతులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.విజయ డైరీలో కొన్ని లోటుపాట్ల వలన సకాలంలో బిల్లులు రాక గతంలో ఇబ్బంది పడుతున్న విషయాలను ఉన్నతాధికారులకు వివరించామన్నారు.గత రెండు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇటీవల వాటిని కుదించి నెల వరకు బిల్లులు వచ్చేలా చేసామన్నారు త్వరలోనే సకాలంలో 15రోజుల్లో పాల బిల్లులు జయ అయ్యేలా చేస్తామన్నారు.రైతులు ఆందోళన చెందకుండా సకాలంలో పాలు పోస్తూ విజయ డైరీకి సహకరించినందుకు ఆయన అభినందనలు తెలిపారు రైతులు పాల నాణ్యత పాల ఉత్పత్తిపై దృష్టి సారించాలని వారు కోరారు.అనంతరం ఆయనను శాలువాతో గ్రామ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ విజయ డైరీ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్,వేముల కృష్ణ,సిబ్బంది నాగేష్,శంకర్,శ్రీను,రాజశేఖర్ శ్రీను,విజయ డైరీ రాంపూర్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,వెల్జాల్ అధ్యక్షుడు నరసింహా,మెదక్ పల్లి అధ్యక్షుడు మచ్చెందర్ రెడ్డి,పుల్‌సింగ్ తాండ అధ్యక్షుడు బాలు నాయక్,శ్రీశైలం,యాదయ్య, ఆయా గ్రామాల రైతులు నరసింహా రెడ్డి యాదయ్య,నాగేష్,శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్వాల్ మల్కాజ్‌గిరిలో మైనారిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## మైనంపల్లి హనుమంతన్న ఆదేశాలతో క్యాంపు కార్యాలయం ఆనంద్‌బాగ్‌లో కార్యక్రమం -- నాయకుల విస్తృత భాగస్వామ్యం



**అల్వాల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** ఈ రోజు మైనంపల్లి హనుమంతన్న ఆదేశాల మేరకు మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి అన్న ఆధ్వర్యంలో మైనారిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశం ఆనంద్‌బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగింది.సమావేశంలో మైనారిటీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం, మరియు పార్టీ బలోపేతం అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మైనారిటీ సమాజానికి సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, అలాగే భవిష్యత్ కార్యక్రమాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. లక్ష్మీకాంత్ రెడ్డి అన్న మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతన్న మార్గదర్శకత్వంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, భవిష్యత్ కార్యక్రమాలకు బలమైన ప్రణాళికలు రూపొందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## - మల్కాజ్‌గిరి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై కీలక వినతులు



**అల్వాల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** అల్వాల్ మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డీ జిల్లా పరిపాలనతో సమన్వయం పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో, ఈరోజు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి, ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం వివిధ అంశాలపై వినతి పత్రాలను కలెక్టర్ గారికి సమర్పించారు. ముఖ్యంగా భూముల రక్షణ, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. రిజిస్ట్రేషన్ చట్టం--1908లోని సెక్షన్ 22-ఏ కింద నిషేధిత ఆస్తుల జాబితాను పునఃసమీక్షించి, వక్ఫ్ బోర్డు పేరుతో తప్పుగా నమోదైన చట్టబద్ధ గృహ స్థలాలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అల్వాల్ మల్కాజ్‌గిరిలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సఫిల్‌గూడలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని కోరారు. విమలాదేవి నగర్‌లోని ప్రజా వినియోగ భూమి (స్టింగ్ వెల్ బావి )పై జరుగుతున్న అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలను తక్షణమే అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. అల్వాల్‌లో అగ్నిమాపక కేంద్రం కోసం కేటాయించిన గ్రామకంఠం ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నిర్మాణంలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. షెడ్యూల్డ్ కాస్ట్ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని కోరారు. అల్వాల్‌లోని సఖి సెంటర్‌కు అదనపు అంతస్తు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌కే పురం ర్ ఓ బి ఢ ర్ యూ బి పనుల వల్ల ప్రభావితమైన 18 మంది బీపీఎల్ కుటుంబాలకు 2బిహెచ్‌కే ఇళ్లను కేటాయించాలని సూచించారు. సీతారాం నగర్ కాలనీలో సర్వే నంబర్లు 109, 111లపై ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్న అక్రమ దావాలు, ప్రజలపై వేధింపులను అరికట్టాలని కోరారు. కౌకూర్ దర్గా నుండి బిట్స్ పిలాని వరకు వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి గారు ఎమ్మెల్యే గారి వినతులను సానుకూలంగా స్వీకరించి, ప్రతీ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య జనరల్ సెక్రటరీ బి.టి. శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, కేబుల్ రమేష్, సంపత్ యాదవ్, శివ గౌడ్, సాయి గౌడ్, మల్లేష్, జనార్ధన్ తదితరులు, కార్యకర్తలు, యువకులు మరియు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులు ఆరోపణలు.. యువతి అనుమానాస్పద మృతి

## అల్వాల్ వెంకటాపురంలో ఘటన.. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం



**అల్వాల్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** అల్వాల్ పరిధిలోని వెంకటాపురంలో ఒక వివాహిత యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వరకట్న వేధింపుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ముదావత్ లలమ్మ అనే మహిళ తన కుమార్తె ముదావత్ సంగీతపై ఆమె భర్త రాథ్లావత్ రమేష్ మరియు అతని కుటుంబ సభ్యులు అదనపు వరకట్నం కోసం వేధింపులకు గురి చేశారని ఫిర్యాదు చేసింది. ఈ వేధింపులు కొంతకాలంగా కొనసాగుతున్నాయని ఆమె ఆరోపణల్లో పేర్కొంది. ఈ క్రమంలో, ఏప్రిల్ 17, 2026న సంగీత తన నివాసమైన వెంకటాపురం, అల్వాల్‌లో ఉరేసుకుని కనిపించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఆమెను మృతిగా ప్రకటించారు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో వరకట్న వేధింపులు, ఆత్మహత్యకు ప్రేరేపణ వంటి కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు. భర్త మరియు అతని కుటుంబ సభ్యుల పాత్రపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నెర్రపల్లిలో ఉపాధి హామీ కూలీలతో కార్యదర్శి రాజ్ కుమార్ ఉపాధి కూలీలకు సలహాలు సూచనలు ఇచ్చిన కార్యదర్శి

**ఇబ్రహీంపట్నం 18 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** నెర్రపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన, పంచాయతి కార్యదర్శి రాజ్ కుమార్ వసతులు కల్పిస్తామని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నెరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పని వద్దకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ వారిని పరామర్శించి, కూలీలకు కావాల్సిందిగా వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత పెరగడంతో కూలీలు ఉదయం 6 గంటలకు వచ్చి, ఎన్ఎంఎం యాప్ లో ఫోటో అప్లోడ్ చేసేది ఉంటుందని కావున కూలీలు పని ప్రదేశంలో పాల్గొన్న నాలుగు గంటల తర్వాత మరోసారి ఫోటో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉదయం తొందరగా వచ్చి కూలీ పనులలో పాల్గొనాలని సూచించారు. ఎండల దృష్ట ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గంటకోసారి నీళ్లు తాగాలని సూచించారు. గ్రామంలోని ఆశా వర్కర్ వద్ద ఓఆర్ఎస్ పాకెట్లు తీసుకొని నీళ్లలో కలుపుకొని తాగాలని, మధ్య మధ్యన నీడ ప్రదేశంలో చల్లటి గాలి ప్రదేశంలో ఉండి పని చేసుకోవాల్సిందిగా, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, తగు సలహాలు సూచనలు ఉపాధి కూలీలకు ఇచ్చారు.



## సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తాం

### -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... జిల్లాలో 34 గురుకుల పాఠశాలలన్నాయని, ఇట్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసు కుంటున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చిన్నచిన్న మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటా చారి, సీఈవో సుధీర్, డీఆర్ డిఓ శ్రీనివాస్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు

### -ప్రభుత్వం కీలక నిర్ణయం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళా, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణా దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను దివ్యాంగులకు పలు ఉపకరణాలను ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ పథకం కింద శారీరక దివ్యాంగులు, అంధులు, బధిరులకు హైబ్రిడ్ వీల్ చైర్లు, అటాచ్మెంట్ వీల్ చైర్లు, బ్యాటరీ ఆధారిత వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, డిగ్రీ తోపాటు ఉన్నత విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు వంటి ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన దివ్యాంగులు అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం:// స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ద్వారా దరఖాస్తు చేసుకోగా, జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సహా ఇతర అధికారుల సమక్షంలో ఏప్రిల్ 18న జిల్లా ఎంపిక కమిటీ డిఆర్డిఏ శ్రీనివాస్, డి ఎం అండ్ హెచ్ ఓ స్వర్ణకుమారి, ఆర్టీవో వెంకటరెడ్డి, డి డబ్ల్యు ఓ కృష్ణవేణి లు దరఖాస్తులను పరిశీలించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారిని ఎంపిక చేసి, త్వరలోనే వారికి అవసరమైన ఉపకరణాలను అందజేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు, వారికి స్వయం సమృద్ధి సాధించే అవకాశాలు కలుగనున్నాయి.

## జన గణనపై మూడు రోజుల శిక్షణ తరగతులు

### -ఇండ్ల గుర్తింపు లెక్కపక్క ఉండాలి

### -ఏప్రిల్,మే నెలలో ఇండ్ల మ్యాపింగ్

### -జనాభా గనన చార్జ్ అధికారి తారా సింగ్



**తాండూరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :-** జన గణనపై ఏన్యుమ రెటర్లు,సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తాండూరు తహసిల్దార్, జన గణన చార్జ్ అధికారి తార సింగ్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 (జనాభా లెక్కలు) జన గణన చేయడం కోసం తాండూరు మండలంలోని అన్ని గ్రామాలలో నివాసాలను గుర్తించడం కోసం ఇండ్ల గణనపై ఏన్యుమరెటర్లు, సూపర్ వైజర్లకు మొదటి విడతగా 18 నుంచి 21 వరకుమూడురోజుల పాటు మాస్టర్ ట్రైనర్స్ రామ్ నర్సింహా రెడ్డి, ముస్సవీర్ ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుం దని చెప్పారు. ఇట్టి శిక్షణ తరగతు లు పూర్తయిన అనంతరం ఏప్రిల్, మే మాసాలలో 30 రోజుల పాటు మొదట ఇండ్ల గుర్తింపు ఉంటుం దని చెప్పారు. తదుపరి జనాభా లెక్కల కోసం మరోసారి పూర్తిస్థా యిలో ఇంటింటి సర్వేలు నిర్వహిం చి జన గణన పూర్తి చేస్తామన్నారు.

# హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

### - పురాతన ఆల్వాల్ బస్తీ రామాలయం వద్ద భక్తి వాతావరణం




**అల్వాల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)** అల్వాల్ పురాతన ఆల్వాల్ బస్తీ ప్రాంతంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం భక్తి, ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యత అని తెలిపారు. హిందూ సమాజం ఐక్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సమ్మేళనాలు యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రామాలయం వంటి పుణ్యక్షేత్రాల్లో జరిగే కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ హిందూ సమ్మేళనంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, భజనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామాలయం ప్రాంగణం మొత్తం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. వివిధ కాలనీల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, ఇలాంటి సమ్మేళనాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించారు. హిందూ సంప్రదాయాలు, విలువలను తరతరాలకు అందించాలంటే సామూహికంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, అనిల్ కిషోర్, సాజిత్ పరువురు సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు, మహిళాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

# భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తాం

### ఆర్డిఓ అనంతరెడ్డి

### రైతులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ

### మేడిపల్లి అఖిలపక్ష నాయకులతో సమావేశం

### అనర్హులకు ప్లాట్ల డాక్యుమెంట్లు ఆపాలి

### అనర్హులు ఎవరు ఉన్నా తన దృష్టికి తేవాలి

### ఫార్మా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు త్వరలో ఇల్లు స్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేస్తామని ఆర్డిఓ అనంతరెడ్డి తెలిపారు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో మేడిపల్లికి చెందిన అఖిలపక్ష నాయకులతో తాసిల్దార్ అయ్యప్ప, ఏసిపి రాజు, హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సిఐ సత్యనారాయణతో సమావేశం నిర్వహించారు. ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన కొంతమందికి అర్హులైన వారికి ఫ్లాట్ల కేటాయింపు జరగలేదని రాలేదు వారందరికీ న్యాయం చేయాలని నాయకులు ఆర్డీవో దృష్టికి తెచ్చారు. కొంతమంది గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు ఫార్మాసిటీలో నష్టపరిహారం పొందారని వారందరికీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆపాలని అన్నారు. సమగ్రంగా విచారణ చేసి అరులైన వారికి న్యాయం చేయాలని చెప్పారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇందుకు గ్రామంలోని నాయకులు రైతులు అందరూ సహకరించాలని కోరారు. అనర్హులు ఎవరు ఉన్నా తమ దృష్టికి తెస్తే వారి ప్లాట్ల డాక్యుమెంట్లు ఆపుతామని తెలిపారు. ఫార్మా సిటీ లో భూములు కోల్పోయిన రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవినాథ్, విద్యుత్ ఏఈ సుధీర్, టి ఎస్ ఐఐ సి అధికారులు అఖిలపక్ష నాయకులు ఏ నరసింహ, ఎరుకలి బాలరాజ్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, ఆడాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాతా-శిశు సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పూర్తి స్థాయిలో సేవలందించాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి






**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతా-శిశు సంరక్షణతో పాటు గర్భవతులకు అన్ని రకాల వైద్య సేవలు సమగ్రంగా అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అందిస్తున్న సేవల వివరాలను నిరంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మాతృ మరణాలను పూర్తిగా నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ప్రస్తుతం 62 శాతం మాత్రమే ఉండగా, దాన్ని 100 శాతానికి తీసుకెళ్లాలని వైద్యులను ఆదేశించారు. టి.బి. రోగుల గుర్తింపు, చికిత్సలో లోపాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వివరాలను 'నిశ్చయ్' పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. 14-15 ఏళ్ల బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని, ఇందుకు విద్యా, సంక్షేమ శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. శిశు మరణాల నియంత్రణకు 'సంకల్ప్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, జిల్లా ఆసుపత్రుల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ ప్రమాణాలు పాటించేలా అవసరమైన మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు సమర్పించాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందజేస్తున్న వివిధ రకాల సేవల ను,సాధించిన ప్రగతి లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, కొడంగల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ మాలతి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జ్యోతి, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# చెంగోల్ లో ఉచిత వైద్య శిబిరం

**-టిబి ముక్తు భారత్ అభియాన్ కు మంచి స్పందన**
**-రోగ నిరోధక శక్తినిప్పించి ఆహారం తీసుకోవాలి**
**-జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రషీద్**
**-అల్లాపూర్ పల్లెదవాఖాన వైద్యురాలు కల్పన**



**తాండూరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన టీబి ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక పల్లె దవఖాన వైద్యురాలు కల్పన ఆధ్వర్యంలో అల్లాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని చెంగోల్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చినుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రషీద్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు టీబి వ్యాధి పై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రజలలో దగ్గు, ఆయాసం, ఉన్న వారికీ షుగర్, బిపి, ఎక్స్ రే , తెమడ పరీక్ష వంటి వాటిపై పరీక్షలు నిర్వహించి నివారణ కోసం మందులను ఉచితంగా అందజేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం పలు వ్యాధులకు గురైన ప్రజలు రోగనిరోధక శక్తిని పెంచే విధంగా ఆహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా సమయానికి భోజనం తీసుకోవడం కొన్ని ఆహారపు అలవాట్లలో మార్పులు వంటివి చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎ ఎన్ యం నర్మదా, కృష్ణ, ఆశ వర్కర్లు అనంతలక్ష్మి,నాగమణి, వెంకటమ్మ,చెంగోల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు వెంకటేష్, పాల్గొన్నారు.

# కేసారం గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం

**- సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య కృషికి ప్రజల ప్రశంసల వెల్లువ**



**మోమిన్ పేట్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరో మంచి కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. గ్రామంలోని 10వ వార్డులో కొత్త బోర్ వేయించడంతో సమృద్ధిగా నీరు రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా ఎదురవుతున్న తాగునీటి సమస్యను గుర్తించిన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య, వెంటనే చర్యలు తీసుకుని బోర్ ఏర్పాటు చేయించారు. బోర్ ద్వారా సమృద్ధిగా నీరు రావడంతో స్థానికులకు పెద్ద ఉపశమనం లభించింది. కొత్త సర్పంచ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గ్రామంలో ఎక్కడా నీటి కొరత లేకుండా చూసుకుంటూ ప్రజల అవసరాలను తీర్చడం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, “సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారు. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం చాలా గొప్ప విషయం” అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ ఉప సర్పంచ్ మంజుల, వార్డు సభ్యులు సాయన్న, మానెమ్మ, అనిత, అశోక్, ఫయాజ్, ఇఫాయత్, సుభాష్, అంజయ్య, కవితతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవతో సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరిన్ని మంచి పనులు చేపట్టి కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేతో వినూత్న అవగాహన

**- “అరైవ్ అలైవ్”కు మంచి స్పందన**




**వికారాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా కార్యక్రమాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నేడు “జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే”గా నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాల బదులు కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించారు. వికారాబాద్‌లో ‘హెల్మెట్ సార్’గా పేరుగాంచిన ధన్ శెట్టిని సన్మానించి, హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌ఐలు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. తాండూర్‌లో స్కూల్ బస్సుల తనిఖీలు చేపట్టి, డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, జీబ్రా క్రాసింగ్ ప్రాముఖ్యత వివరించడంతో పాటు పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## అమెరికా చేతిలో దేశ ప్రయోజనాలు తాకట్టు..రైతులను మోసం చేసిన కేంద్రం!”

**-- యూత్ కాంగ్రెస్ ఘాటు విమర్శలు**

**మోమిన్ పేట్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**
దేశ ప్రయోజనాలను అమెరికా చేతిలో తాకట్టు పెట్టి, భారత ప్రజలపై ముఖ్యంగా రైతులపై అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇండో–యూఎస్ ట్రేడ్ డీల్ దేశానికి మేలు చేయదని, ఇది పూర్తిగా విదేశీ ప్రయోజనాలకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో ఏప్రిల్ 18న నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా మోమిన్‌పేట్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ మాట్లాడుతూ, “దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, విదేశీ ఒత్తిడులకు లోబడి రైతుల భవిష్యత్తును పణంగా పెడుతోంది. ఇండో–యూఎస్ ట్రేడ్ డీల్ పేరుతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం” అని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, “రైతులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న కేంద్రం, కార్పొరేట్ శక్తులకు మద్దతు ఇస్తూ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తోంది. వెంటనే ఈ ఒప్పందాన్ని రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం” అని హెచ్చరించారు. ఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునరాలోచించి, రైతుల ప్రయోజనాలను కాపాడాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.



## వికారాబాద్ ఐటిఐలో షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**-ఏటీసీ ఇంచార్జ్ సరూష్**



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** వికారాబాద్ ప్రభుత్వ ఐటిఐ,ఎటీసీలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మూడవ బ్యాచ్‌కు సంబంధించి ఏప్రిల్ 20 నుండి మే 2 వరకు పలు షార్ట్ టర్మ్ టెక్నికల్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎటీసీ ఇన్‌చార్జి ఎస్.ఎం. సరూష్ తెలిపారు. ఈ కోర్సుల్లో సి.ఎన్.సి లేత్ & మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, జూనియర్ రోబోట్ ఆపరేటర్ (ఆర్క్ వెల్డింగ్), ఎలక్ట్రిక్ వెహికల్ బేసిక్స్, క్యాడ్ 2డి,3డి ఆధారిత ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి శిక్షణలు ఉంటాయని పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వికారాబాద్ ఐటిఐ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా 9177472488, 9550112364 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ శిక్షణ 7 బ్యాచ్‌లలో నిర్వహించబడుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జనగణన-2027 శిక్షణ ప్రారంభం -- 37 మంది అధికారులు హాజరు




**పరిగి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** పరిగి (గ్రామీణ) మండలంలో జిల్లా కలెక్టర్ అలాగే ప్రధాన జనగణన అధికారి ఆదేశాలతో జనగణన–2027 కార్యక్రమానికి సంబంధించిన గణనాధికారులతో సహ పర్యవేక్షకులకు మొదటి దశ శిక్షణ కార్యక్రమం శనివారం పరిగి జెడ్పీ హెచ్ఎస్ బాయ్స్ నెం.1 పాఠశాలలో ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 37 మంది అధికారులు శిక్షణకు హాజరయ్యారని పరిగి మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో 6 మంది పర్యవేక్షకులు, 31 మంది గణనాధికారులు ఉండగా, అదనంగా 2 మంది ఎఫ్‌టీఏస్‌లు (ఒకరు గ్రామీణ, ఒకరు పట్టణ) పాల్గొన్నారని, శిక్షణకు అందరు హాజరైనారని తెలిపారు. జనాభా గణన–2027లో భాగంగా మొదటి దశగా గృహాల జాబితా తోపాటు గృహ గణన (హెచ్‌ఎల్‌ఓ) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఇవ్వబడుతోందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18, 20, 21) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గణనకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

## టీఓఎస్ఎస్ పరీక్షలకు వికారాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత

**-జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుండి 27 వరకు జరగనున్న టీఓఎస్ఎస్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపారు. వికారాబాద్ టౌన్‌లో నాలుగు, తాండూరు టౌన్‌లో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు అన్ని కేంద్రాల వద్ద భద్రత పెంచడంతో పాటు, సంబంధిత పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారులు బందోబస్తును నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.

## ఫైర్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన



**కొడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. ప్రభాకర్ హాజరై అగ్ని ప్రమాదాల నివారణకై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కొన్నిసార్లు చిన్న పొరపాట్లే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. బీడీ, సిగరెట్, అడవుల్లో వంట చేయడం, రైతులు పొలాల్లో మంటలు వేయడం వంటి ఆవాంఛిత చర్యల వల్ల భూసారం తగ్గడమే గాక అడవులు దగ్ధమై వనసంపద నశించి జంతుజాలానికి తీరని నష్టం జరిగే ప్రమాదముందన్నారు. ఇంకా ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానాన్ని ప్రదర్శించారు మరియు వంట గ్యాస్ లీకైన సందర్భంలో ప్రమాద నివారణ గూర్చి వివరించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు యం. హరిప్రియ, డా. వి. శ్రీధర్ కుమార్, ఫైర్ ఫైటర్స్ ఎ. పవన్ కుమార్, కె. శివప్రసాద్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖత్నా శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

**కొడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పట్టణంలోని షా బజార్ ఖమర్ మంజిల్ లో ఆదివారం (19-04-2026) నిర్వహించే ఉచిత ఖత్నా (సున్నతి) శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ నాయకులు వా. వీ. గౌసన్ తెలిపారు. నైపుణ్యం కలిగిన వైద్యులచే శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఖత్నా (సున్నతి ) తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 90528 16786, 9966617900, 9885815534 సెల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీలను భూస్థాపితం చేయాలి



**కొడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** శనివారం కొడంగల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కే మహేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ "మహిళా రిజర్వేషన్ బిల్‌ను మేము పూర్తి మద్దతు ఇస్తున్నాం. ఇది మహిళలకు రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచి, సమానత్వం కోసం పోరాటం చేసే మార్గాన్ని అందిస్తుంది. మా పార్టీ ఇందుకు కొనసాగుతూ, భవిష్యత్తులో దీన్ని అమలులోకి తేవడానికి కట్టుబడి ఉంది"మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చే ప్రయత్నం ఒక గొప్ప ఆవశ్యకత. కానీ అమలులో, కొంత రాజకీయ వ్యూహాలు, వివాదాల వల్ల విఫలమయ్యింది. కచ్చితంగా రాజకీయ దురుద్దేశంతోనే ఇలా చేయడం జరిగింది, ఇంతటి నీచానికి దిగజారిన ప్రధాన ప్రతిపక్షము మరియు మిగతా ప్రతిపక్ష పార్టీలని భూస్థాపితం చేసేలా మహిళలు ముందుకు వచ్చి రాజకీయంగా వారికి తగిన బుద్ధి చెప్పాలని మహిళలకు సూచించారు .

## మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దూర్మార్గం

### --నీరటి అనుసూయ శ్యామ్ సుందర్



**పరిగి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ లో విపక్ష పార్టీ లు వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని పరిగి మండల బిజెపి అధ్యక్షురాలు నీరటి అనుసూయ శ్యామ్ సుందర్ అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే అని, నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని, బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనశీ ఆమె అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని నీరటి అనుసూయ శ్యామ్ సుందర్ తెలిపారు.

# మరోసారి మున్సిపల్ కమిషనర్ కలిసిన కౌన్సిలర్లు

**-ముమ్మాటికీ ప్రభుత్వ భూమినే**

**-130 సర్వే నెంబరు భూమిలో అక్రమ నిర్మాణం**

**-భూమి పత్రాలను సమర్పించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు**



**తాండూరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 130లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బి. ఆర్. ఎస్ పార్టీ కౌన్సిలర్ ఇర్షాద్ పలువురు కౌన్సిలర్లతో కలిసి మునిసిపల్ కమిషనర్ మధుసూదనటి కి మరోసారి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ సర్వే నంబర్ 130లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నదే కాకుండా మీడియా సమావేశంలో రెచ్చిపోయి మాట్లాడడం తగదు అన్నారు. చట్టానే తప్పుదారి పట్టించే విదంగా అక్రమంగా కబ్జా చేసి సక్రమమంటూ అధికారులకు చెప్పే మాయమాటలు చెల్లవన్నారు. నిజాయితీ ఉంటే ఆ భూమి పట్టా భూమి అని రికార్డులతో సహా నిరూపించాలని సవాలు చేశారు. మా వద్ద పక్కా ఆధారాలతో ఇది ప్రభుత్వ భూమి అని నిరూపించాగల ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ భూమిని వదిలే ప్రసక్తే లేదని అది ప్రజల సొమ్ము అని హెచ్చరించారు. కింది స్థాయి అధికారుల నుంచి న్యాయం జరగకపోతే ఉన్నత స్థాయి అధికారుల వరకు వెళ్లడానికి సిద్ధమని చెప్పారు. కమిషనర్ను కలిసిన వారిలో కౌన్సిలర్లు అనిల్ కుమార్, యోగానంద్, బి ఆర్ ఎస్ నాయకులు సంతోష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నదాతల ఆక్రందనలు

**- కేసీఆర్ పేరు వింటేనే కాంగ్రెస్ వెన్నులో వణుకు పుడుతోంది.**

**- డైవర్షన్ రాజకీయాలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ.**

**- అప్పులు తెచ్చి -తిప్పలు పడుతున్న రైతులు**

**- ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వం**

**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**ధారూర్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి)** కేసీఆర్ పేరు వింటేనే కాంగ్రెస్ వెన్నులో వణుకు పుడుతోందని మాజీ మంత్రి, మహేశ్వరం ఏమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగుసన్ పల్లి, తరిగోపుల గ్రామాల్లోని మొక్క జొన్న ధాన్యాన్ని మరియు అల్లీపూర్ గ్రామ పొలాల్లోని జొన్న కల్లాలను పరిశీలించి, రైతులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, వికారాబాద్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మట్టిని నమ్ముకుని బతికే రైతన్నకు ఎనలేని భరోసా ఇచ్చిన రైతు బాంధవుడు కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదన్నరు. రైతుల బాధ వినడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. రైతు సోదరుడిగా చెప్పుకునే రేవంత్ రెడ్డి మొదట రైతుల కన్నీళ్లు తుడవాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారుల చేతుల్లో తీవ్రంగా రైతులు నష్టపోతున్నరన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్రంలోని పలు పట్టణాల్లో రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్నరు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్- భారత్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీ లు సమర్ధించడం మరియు కాంగ్రెస్ ఎంపీ లు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించిన పంటను బయట అమ్ముకుని క్వింటాల్ కు వేల రూపాయలు నష్టపోతున్నన్నారు. ఒక్క ధారూర్ మండలం లోనే మొక్కజొన్న మరియు జొన్న కలిపి దాదాపు 5000 ఎకరాలుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి. ఎస్. ఈ. డబ్ల్యూ. ఐ. డి. సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మండల తెరాస పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, నియోజకవర్గ, మండల తెరాస పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**--దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**--తాండూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్లు**

**తాండూరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :-** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న విక్రయాలు చేయాలని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మాధవరెడ్డి, అంజయ్యలు సూచించారు. శనివారం నాడు తాండూరు పట్టణం డీసీఎంఎస్ ప్రాంగణంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభ సూచికమన్నారు. ఎట్టి పరిస్థితిలోను రైతులు దళాలరులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నను విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు మద్దతు ధరతో పాటు భద్రత కూడా ఉంటుందన్నారు . మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం డీసీఎంఎస్ మేనేజర్ సలాం పాష మాట్లాడుతూ మొక్కజొన్నకు తెలంగాణ ప్రభుత్వం రూ. 2వేల 400ల మద్దతు ధర ఇస్తుందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మొక్కజొన్నలను ఎండబెట్టి సమీపంలోని కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్



అబ్దుల్ రజాక్,పలు మండలాలకు చెందిన మార్కెట్ కమిటిల చైర్మన్లు నారాయణ రెడ్డి, చందర్ నాయక్, డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్ రెడ్డి, జర్నప్ప, మొగులప్ప, కాంగ్రెస్ నాయకులు , మధుసూదన్ రెడ్డి, వీరారెడ్డి,ఎజాజ్, కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ చిన్నయ్య తదితరులు ఉన్నారు.